పెంకుటిల్లు

కుమారి యం. సుదర్శనబాయి



మధ్యాహ్న సమయము. వేసవికాలము మే నెల ఎండ ఉధృతముగా ఉంది. భోజనము ముగిసిన గుర్తుగా విశ్వనాధరావు గారు పై మీది కండువాతో మొహం తుడుచు కుంటూ వచ్చి కూర్చున్నారు. అద్దాలు సరి చేసుకుని ఉదయమే హెడ్డింగులు చదివి వదిలేసిన దినపత్రిక ఎత్తుకున్నారు

"ఏమండోయ్ ఇది కాస్త చదవరూ" అంటూ వచ్చి కుర్చీపక్కనే నేలమీద చతికిల పడింది అర్థాంగి పార్వతమ్మ.

ఆమె చేతిలోని కవరు చూస్తూనే అర్థమైంది రావుగారికి అది సుపుత్రుడు ఉదయ్ కుమార్ నుంచి వచ్చినదని అందు లోని సారాంశము అతనికి కంఠతాయే. అందు కునే ప్రయత్నము చేయక నిర్లిప్తముగా ఉండిపోయేరు.

"ఇదిగో చదవండి" అంది ఉత్సాహముగా ఆమె.

"ఊ" అని నిట్టూర్చి పత్రిక పక్కన పెట్టి కవరందుకున్నారు విశ్వనాధరావుగారు.

"గట్టిగా చదవండి" అంది శ్రద్ధగా పార్వతమ్మ

"అలాగే" అని కొంచెము గొంతు పెంచి గట్టిగా చదివేది మొదలు పెట్టారు ఆయన.

పూజనీయులు నాన్నగారికి,

మీ అబ్బాయి ఉదయ్‌కుమార్ నమస్క రించి వ్రాయునది దేవుని కృపవలన అమ్మా మీరు క్షేమమే ననుకుంటున్నాను. ఇక్కడం దరూ క్షేమమే! ఉత్తరము వ్రాసినా పాప బారసాలకు మీరు రాలేదు. మీ కోడలు చాల బాధపడింది. ఎన్నిసార్లు వ్రాసినా ఆ పెంకు టిల్లును మీరు వదలి రారా ? మీతోపాటు అమ్మ ఇంకెన్నాళ్ళు కష్టపడుతుంది. ఈ వయసులో మీకు అక్కడ చేయాల్సిన పను లేమున్నాయి? మీరు త్వరలో రావాలి. ఎప్పుడు వస్తారో వ్రాస్తే నేను వచ్చి రిసీవ్ చేసు కుంటాను. బాబు, శ్యామల మిమ్మల్ని, అమ్మను ఎప్పుడు తలుస్తూ ఉంటారు. అమ్మకు మీ కోడలు నమస్కారందచేయ మంది. ఇదే టెలిగ్రామ్‌గా భావించి ఉత్త రము వ్రాయండి, అమ్మకు నమస్కారములు.

ఇట్లు

—ఉదయ్‌కుమార్"

చదవడము ముగించి కవర్ టేబుల్ మీద పడేసారు రావుగారు. ఆయన మొహమంతా గంభీరంగా ఉంది. మళ్ళీ దినపత్రిక అందు కుని చదవడములో మునిగిపోయారు.

పార్వతమ్మ "ఏమండీ" అంది.

"వాడు ఇప్పటికి ఎన్ని ఉత్తరాలు వ్రాస్తు న్నాడు. బారసాలకు కూడా వెళ్ళలేదు" అంది.

"........."

ఆమె అసహనముగా "మీకేమి పట్టదు. కాని, ఒక్కగానొక్క కొడుకు వాడు నాకు చూడాలని వుంది, మీ వుద్దేశమేమిటో నాకు

అర్థముకావడం లేదు. జీవితాంతము ఈ పెంకుటిల్లునే అంటిపెట్టుకునే వుండాలా'' అంది ఆవేశముతో.

''పా..ర్వ..తి'' రావుగారి కంఠము ఖంగుమంది. తనేమి అందో అర్థమైంది. ఆమెకు.

ఆమె తీర్మానిస్తున్నట్లు ''అక్కడే వుండి పోవాలని నా వుద్దేశము కాదు. ఉదయ్‌ని చూసి ఎన్నేళ్ళయిందో మీకు తెలియంది కాదు. వాడా రాలేదు. మీరు రిటైర్డ్ అయిపోయేరు. ఇక్కడ వుండి చేసేదేవుంది మంచి ముహూర్తము అడిగేసి వస్తాను...'' అంటూ పక్కింటి శాస్త్రి ఇంటికి దారితీసింది.

కొడుకు పెంకుటిల్లు అని వ్రాసినందుకే బాధగా వుంది. రావుగారికి భార్య అదే అనడంతో గుండె పట్టేసినట్టయింది. ఆమె నిర్ణయము హతాశుణ్ణి చేసింది. తన బాధ ఎవరికి చెప్పినా మూర్ఖత్వం క్రింద కొట్టేస్తారు ఎలా చెప్పాలి ఆమెకు? ఇక్కడనుండి కదలాలంటే ససేమిరా మనసు ఒప్పుకోవడంలేదు. ఈమె చూస్తే ప్రయాణము కాందే వదిలేటట్టులేదు. ఇప్పటికే చాలమంది అడగనే అడిగారు ''మేష్టారూ ఒక్కగానొక్క కొడుకు దగ్గటికి వెళ్ళి హాయిగా వుండక ఈ వయసులో ఇక్కడెందుకు? ఇల్లు అమ్మేసి వెళ్ళిపోండి'' అని.

భార్యకు మల్లే తనకూ కొడుకును చూడాలనే వుంది కాని ఈ ఇంటిని వదిలేసి తనూ ఒక్క నిమిషము గడపలేదు. అలాంటిది శాశ్వతముగా అమ్మేసి వెళ్ళిపోవడమా? ఊహూం తను వెళ్ళలేడు. మనవలతో కలసి చిన్న పిల్లాడిలా ఆడుకోవాలని వుంది. తను చెమటోడ్చి పైసా, పైసా జమచేసి కట్టిన ఆ ఇంటిని, అందులో తన చేతులతో నాటిన ప్రతిచెట్టు, తీగలకు దూరంగా ఒక్క క్షణమైనా నిలవలేదు. అందుకే ఆయన వెళలేడు. కొడుకుకు వచ్చేదానికి వీలుకాదు. పోనీ భార్యనైనా పంపుదామంటే ఆమె ఇంతవరకు ఒక్కర్తి ప్రయాణము చేయలేదు. ఒప్పుకోదుకూడ. ఈ విధముగా సాగిపోతున్నాయి ఆయన ఆలోచనలు.

ఎప్పుడు వచ్చిందో ''ఎల్లుండి దివ్యంగా ఉందట ఆ రోజు వెళ్దామండి'' అని చాప పరిచి ''విశ్రాంతి తీసుకోండి నాకు పనుంది'' అంది.

''ఇప్పుడేమిటి పని'' రావుగారు ఆశ్చర్యంగా చూశారు.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయనవసరం లేదు. హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి

ఫోన్ : 3700 & 4010

మనవి

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు తాము పంపే శీర్షిక పేరు రాసి కేరాఫ్ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగర్, విజయవాడ – 520003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పూర్తిపేరు, చిరునామా యివ్వడం ఎంతైనా అవసరం. —సం.



TARA 2/39

మీకు బేబి/బాబు కావాలా

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలం నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

చర్మ రోగం పోతుందా?



ఉపశమనం కలిగించే లిచెన్‌సా స్కిన్ అయింటుమెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతో కూడిన నిరపాయకరమగు బాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు...మరియు మొటిమలకు, చెమటకాయలకు పొడుపుడుకాయలకు!

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

లిచెన్‌సా

స్కిన్ అయింటు.మెంటు

7560 TG

పెంకుటిల్లు

ఆమె బుగ్గమీద కుడిచేయి ఆనించి "పిల్లలున్న ఇంటికి ఉత్తచేతులో వెళ్తారా? ఏమిటి ?" అని నవ్వుకుంటూ లోపలికి వెళ్లింది.

ఎలాగైనా ఆమెకు వచ్చుచెప్పాలి అనుకుంటున్న రావుగారికి ఆశాభంగమైంది. ఆయన మనసులాగే ఎండ చిటు, పట లాడుతోంది.

కొడుకును, కుటుంబాన్ని చూడబోతున్నాను అనే ఆనందము కంటే మళ్లీ ఈ ఇంటిని, చెట్లను ఎప్పుడు చూడబోతానో కదా అనే దిగులుతో !కళ్ళు మూసుకున్నారు బలవంతముగా.

సాయంత్రము అయిదయింది.

ఎండ తీవ్రత కొది కొద్దిగా తగ్గుతోంది ఇంతవరకు తన ప్రతాపాన్ని చూపిన ప్రభాకరుడు ఇంకా పూర్తిగా అదృశ్యమైపోలేదు. మునగ చెట్టు క్రింద నిలబడి ఉన్నారు రావుగారు. ప్రొద్దుటనుండి కాసిన ఎండకు చెట్లన్ని వాడిపోయి కళావిహీనమైనాయి. వరుస క్రమములో ఉన్న రోజాలన్ని రాజు ముందు సైనికుల్లా తల వంచేసుకున్నాయి ఆ స్థితిలో ఉన్న ఆ మొక్కలు 'మమ్మల్ని విడచి నీవు వెళ్ళిపోతున్నావా ?' అని ప్రశ్నిస్తున్నట్టు భ్రమ కలుగుతోంది ఆయనకు ప్రతి చెట్టు ఆకులను, పూలను, తీగలను పరామర్శిస్తూ తిరుగుతున్నారు రావుగారు ఆ తిరగడంలో సమయమెంత గడిచిపోతూందో ఆయన గమనించడమేలేదు. కళ్ళులేని కబోది తన రక్తం పంచుకుపుట్టిన పిల్లలను ఎలా తడిమి, తడిమి చూస్తారో అలా చూస్తున్నారు. మళ్ళీ మునగచెట్టు క్రింద వచ్చి నిలబడి సుదీర్ఘంగా ఇంటికేసే చూస్తూ నిలబడ్డారు.

ఇంట్లో నుండి పార్వతమ్మ ఓ చేత్తో చిన్న స్టీల్ ప్లేట్‌ను, ఇంకొక చేత్తో మంచి నీళ్లగ్లాసును పట్టుకువచ్చి "తీస్కోండి" అంది కుడి చేతిని ముందుకు చాచి.

నాలుగు రకాల పిండి వంటలనీ సంభ్రమంగా చూస్తూ "ఇవన్నీ ఎప్పుడు చేసేవు" అన్నారు.

"ముందు మీరు తీసుకోండి" అంది ఇంకాస్త చేయిని చాపి. అపుడు అర్థమైంది, మధ్యాహ్నము ఆమె 'ఏమండి' అని లోపలికి వెళ్లిపోయిన సంగతి.

అలాగే నిలబడిన ఆయనతో చిన్న చాప ముక్క పరిచి "కూర్చొని తినండి ఎలా వున్నాయో" అంది.

ఆయన ఇంకా తినకనే "నీవు చేసినవి బావుండక పోవడమా ! అద్భుతంగా వుంటాయి" అన్నారు మనస్ఫూర్తిగా.

భర్త ఆ చిన్న పొగడ్తకే పొంగిపోయింది పార్వతమ్మ. మళ్ళీ గుర్తు చేసింది తినమంటూ ;

అవితిని రుచి చూసే ఓపిక లేకపోయినా కూర్చొని అందులో వున్న మైసూర్‌పాక్ ముక్క కొద్దిగా తుంచి తిన్నారు. ఇంకొక వంట కొద్దిగా రుచి చూసి పళ్లెము పక్కన పెట్టేసి గ్లాసెత్తి నీళ్లు త్రాగి కండువాతో పెదాలు అద్దుకుని మళ్ళీ పూర్వపు ఆలోచనలో పడిపోయారు.

లోపల దీపం పెట్టివచ్చి "అయ్యో ఏమి తినలేదే మీరు" అంది నొచ్చుకుంటూ.

"వచ్చేవయసా పోయేవయసా" అన్నారు.

ఆమె మరేం మాట్లాడక ప్లేటు, గ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది.

రిటైర్ అయ్యేక అతనికి ఆ చెట్లు, తీగలు, పూల మొక్కలే స్నేహితులు. ఆయనకు వాటిమధ్య తిరుగుతూవుండటమే కాలక్షేపము. ఎప్పుడూ నీళ్ళుపోస్తూ, గొప్పులు తీస్తూ 'ఇదే నా ప్రపంచం' అన్నట్లు తిరుగుతూ వుంటారు. ఈ రోజెందుకో మరీ ఎక్కువైపోయింది వాటి మీద ప్రేమ.

బాగా చీకటి పడిపోయింది. ఇంకా అలాగే పూల చెట్లలను చూస్తూ కూచుని వున్నారు. ఏ, ఏ మొక్కలను ఎప్పుడెపుడు నాటారో, ఆవే విధముగా వృద్ధిలోకొచ్చాయో గుర్తు చేసుకుంటున్నారు.

పార్వతమ్మ వచ్చి నిల్చున్నా అతనిలోకంలోకి రాలేదు "భోంచేద్దురు లేవండి ఎనిమిదయింది" అంది.

ఆయన లేచే ప్రయత్నం చేయలేదు.

మధ్యాహ్నము గమనించలేదు కాని అతనిలో ఏదో మార్పు వచ్చిందని గ్రహించింది పార్వతమ్మ. "అసలేమిటి మీ బాధ" అంది.

"ఏం లేదు పార్వతి మనం వెళ్ళాక నీళ్లెవరు పోస్తారా అనే ఆలోచిస్తూంట" అన్నారు

ఏదో పిచ్చి ప్రశ్న విన్నట్టు నవ్వింది పార్వతమ్మ. "మన పద్మా లేదూ, ఇంతేనా లేవండి...లేవండి అన్నం చల్లారిపోతుంది" అంటూ లోపలికి దారితీసింది.

(60వ పేజీ చూడండి)

పెంకుటిల్లు

[10వ పేజీ తరువాయి]

హైదరాబాద్‌కు వెళ్తున్నామనే వుత్సాహమే తప్ప భర్త గురించి ఆమె పెద్దగా ఆలోచించడము లేదు. అయితే ఆమె రావుగారికి తగ్గ మంచి యిల్లాలు. కాకపోతే కొడుకు కుటుంబాన్ని చాల సంవత్సరాల తర్వాత చూస్తున్నాను అనే ఆనందమే తప్ప ఇంకేం ఆమెకు గుర్తుకు రాలేదు.

మజ్జిగతో లేపేశారు రావుగారు. వక్కపొడి అందిచ్చి మంచినీళ్ళు పక్క దగ్గర పెడుతూ "రేపు వాళ్ళకు బట్టలు కొందాము" అంది.

"కొనుక్కుంటార్లే" అన్నారాయన.

"ఔనౌను" అని తల పంకించింది పార్వతమ్మ.

మరనటి రోజు అందరికి చెప్పేసి వచ్చింది పార్వతమ్మ. ఇంకా ఎవరికైనా చెప్పలేదేమో అనుకొని అందరికీ పదే, పదే చెప్పేసి వస్తోంది.

మరనటి రోజు ప్రయాణము గుర్తొచ్చి ఆరోజు నీరసంగా గడిపారు విశ్వనాథరావుగారు.

* * *

రైలు ఆగింది. తల్లిదండ్రులను చూస్తూనే దగ్గరికి వచ్చాడు ఉదయ్. కొద్ది దూరములో పార్క్ చేసిన మెరూన్ కలర్ ఇంపాలా దగ్గరికి నడిచాడు. ఆవిడ ఆశ్చర్యంగా "కారెప్పుడు కొన్నావ్ ఉదయ్" అంది.

చిన్నగా మందహాసం చేసి "నేను కొనలేదమ్మ మామయ్య కొన్నారు" అన్నాడు.

అప్పటివరకు మౌనంగా వున్న విశ్వనాథ రావుగారి మొహమ్మీద చిన్న దరహాసం తళుక్కున మెరిసి మాయమైపోయింది.

పార్వతమ్మ, ఉదయ్ ఏదేదో మాట్లాడుకుంటున్నారు. అప్పటివరకు వుదయ్ అడిగింది ఒకేఒక ప్రశ్న ఆయన్ను "బాగున్నావా నాన్న" అని.

దానికి జవాబుగా చిన్న దరహాసమే సమాధానము అయింది. వుదయ్‌కు తెలుసు నాన్న ఆ పాడు పెంకుటిల్లు గురించే ఆలోచిస్తుంటారని. అందుకే అతనేం పలకరించలేదు.

ఒక అధునాతనమైన పెద్ద మేడముందు ఆగింది కారు. పరుగున నౌకర్లు వచ్చి సామాను అందుకున్నారు. కుశలప్రశ్నలు మర్యాదలు అన్ని అయ్యాయి. మనవరాల్ని ఎత్తుకుని వచ్చింది పార్వతమ్మ "ఎలాగుందండీ పాప" అంది. "నీలాగే ఉంది" అన్నారాయన.

వుదయ్ వచ్చి తల్లి చేతిలోనుండి కూతుర్ని తీసుకుని హఠాత్తుగా ఇల్లు సరసమైన ధరకు దొరికితే తన మావయ్య కొనమని బలవంతం చేసి కొనిపించాడని చెప్తున్నాడు ఉదయ్. పార్వతమ్మ 'ఊ' కొడ్తోంది.

అదేసమయములో రావుగారికి తన యిల్లు ఎలాకట్టింది గుర్తుకు వచ్చింది. తండ్రిలాగే హైస్కూల్ వుపాధ్యాయులు రావుగారు. తాతయ్య ఇచ్చిన కొద్దిపాటి ఆస్తి మిగల్చక పోయినా అప్పులు మాత్రము మిగల్చి కాలధర్మము చెందారు వేణుగోపాలరావుగారు. ప్రయాసపడి తనది అంటూ ఓ యిల్లు ఎంత చిన్నదైనాసరే కట్టుకోవాలి అనే కోరిక బలపడింది రావుగారికి. అనుకున్నట్టే ఓ చిన్న పెంకుటిల్లు కట్టుకోగల్గారు. దాని చుట్టూ కొద్దిపాటి స్థలంలో ఇల్లు కట్టేటపుడే పూలమొక్కలు పెట్టారు. ఐదేళ్ళ వుదయ్‌తో భార్య పార్వతమ్మతోపాటు గృహప్రవేశము చేస్తుంటే ఆయనకు ఒక మహారాజు తన కష్టార్జితముతో ఓ కోట కట్టి బంధు, మిత్రులతో ప్రవేశము చేస్తున్నట్టు అనిపించింది. తన సాటి ఉపాధ్యాయులంతా తనని రాజును చూసినట్టే చూసారు. ఆ పెంకుటిల్లే తన ఏకైక కొడుకు వుదయ్ చదువుకు ఎంతగానో సహాయపడింది. ఆ విషయము ఎవరు మరచిపోయినా తను మరచిపోగలడా? తన టీచర్ ఉద్యోగముతో ఇంజనీర్ కావాలనే వుదయ్ కోరిక తీరేదేనా? అందుకే ఆ యిల్లంటే అతనికి ఎంతో ప్రేమ. తల్లి బిడ్డ లాంటి సంబంధము అది. చంటి పిల్లాణ్ణి తల్లి దగ్గర నుండి వేరు చేస్తే ఎలా వుంటుందో అలాగే ఆ అనుబంధము కూడ.

హైదరాబాద్ లోని చూడదగ్గ స్థలాలన్నీ వుద్యోగానికి సెలవు పెట్టి మరీ చూపిస్తున్నాడు ఉదయ్. ఎక్కడైన చిన్న పెంకు

NDE. 36.82. TEC

సీల్సు కనబడితే అక్కడే ఆగిపోయేది ఆయన దృష్టి. ఆ తర్వాత అతనేం చూసిన ఆ పెంకుటిల్లు తప్ప ఇంకేమి గుర్తుకు వచ్చేది కాదు. నాలోజులు గడిచాయి. ఈ నాల్రోజులు పార్వతమ్మకు నాలుగు క్షణాల్లాగ గడిచితే, రావుగారికి మాత్రం నాలుగు యుగాలే!

ఆ రోజు తండ్రి గదిలోకి వచ్చేసరికి ఆందోళనగా తండ్రి మంచందగ్గర కూర్చొని వుంది పార్వతమ్మ.

"ఏమ్మా! ఏమయింది నాన్నగారికి?" అన్నాడు స్టూల్ లాక్కుని కూర్చొని తండ్రి నుదిటి మీద చెయ్యేసి ఉదయ్ కంగారుగా. ఒళ్ళు వేడిగా వుంది.

"నిన్న బాగానే వున్నారు. జ్వరం వచ్చినట్టుంది" అంది ఆవిడ కళ్ళు వొత్తుకుని.

"మరేం ఫరవాలేదు, డాక్టర్‌గారికి ఫోన్ చేస్తాను" అని హాల్లోకెళ్ళాడు ఉదయ్. ఫోన్ చేసి వచ్చేసరికి ఒకటే పలవరిస్తున్నాడు రావుగారు. "ఒరేయ్, ఉదయ్ నేను పూరెళ్ళిపోతాను పంపరా" అని. అపుడే వచ్చిన డాక్టరు టెస్టు చేసి "డోంట్‌వర్రీ మిస్టర్ ఉదయ్‌కుమార్! ఆయనకు పూరెళ్ళాలనే బెంగతో ఫీవర్ వచ్చింది అంతే; మరేం ఫర్వాలేదు హీ ఈజ్ ఆల్‌రైట్" అంటూ ఇంజెక్షన్ చేసి వెళ్ళిపోయాడు.

తల్లితో "ఏమిటీ ఈయన రాన్రాను చిన్నపిల్లాడైపోతున్నారు. ఇక్కడేం తక్కువ. హాయిగా వుండక ఆ పెంకు కొంప మీద ఇంత పిచ్చి పేమ" అంటూ కోపంగా వెళ్ళిపోయాడు. ఆమె అయోమయంగా నిలబడిపోయింది.

మరి రెండ్రోజులు కాలగర్భంలో కలిశాయి. ఆ రోజు పూర్తిగా జ్వరం నెమ్మదించింది రావుగారికి. ఆఫీసు కెళ్తున్న ఉదయ్ దగ్గర కెళ్ళి, "ఊరికిపోవాలి ప్రయాణమవ్వు... ఎక్కించు" అన్నారు.

ఆ మాట వింటూనే కోపంతో మొహమంతా ఎర్రబడింది ఉదయ్‌కు. విసుగ్గా మొహము చిట్లించి "మీ ఆరోగ్యము బావుండ లేదు. వెళ్దాంలెండి తొందరేమిటి? ఆ వెధవ పెంకు కొంపను ఎవరైనా ఎత్తుకుపోతారా?" అన్నాడు.

ఆ మాట వింటూనే కోపంతో ఊగిపోయారు రావుగారు.

ఆయన కంఠము వణికింది. కోపంతో ఆపాదమస్తకము ఊగిపోతున్నారు. ఉదయ్ ప్రేమించి పెళ్ళి చేసుకుని వచ్చి ఆశీర్వదించమని అడిగినపుడు 'అయ్యో! ఒక్కగానొక్క కొడుకు పెళ్ళి చేతులతో చేయక పోయానే' అని బాధపడ్డా కాని, పల్లెత్తి ఓ మాట అనలేదు. మౌనంగా ఆశీర్వదించారు. అలాంటి రావుగారికి కోపం చెలియలి కట్ట దాటింది.

"ఒరేయ్ మావయ్య సలహా మీద ఇల్లు కొన్నావే కాని నాలాగ నీవు దగ్గరుండి ఇల్లు కట్టి ఉంటే తెలిసేదా విలువ నీకు. నీవే టీచర్ ఉద్యోగము చేస్తూ పైసా, పైసా కూడా బెట్టి కట్టుకుని ఉంటే ఆ పెంకుటిల్లు విలువ తెలిసేది. నీలాంటి మూర్ఖుడితో వాదించలేను. ఇంకనేనో నిమిషముకూడా వుండను" అన్నారు పిడుగు పడ్డట్టు.

అప్రతిభుడే అయ్యాడు ఉదయ్. తప్పకుండా తండ్రికి మూర్ఖత్వం ఎక్కువ అనుకున్నాడు, పెద్ద పెద్ద అంగ లేసుకుని వెళ్ళిపోతున్న తండ్రి కేసి చూస్తూ. ఈ విధంగానే తప్ప తండ్రి మనసు గురించి ఓ క్షణం ఆలోచిస్తే అది మూర్ఖత్వము కాదు మమత అన్న సత్యం తెలుస్తుంది.

అతని ఆలోచనా పరిధి అంతే! అది కాక ఈ వయసులో తల్లిని సుఖపడనీయుటము లేదీయన అనే భావన తండ్రి మీద గొంతు వరకు కోపాన్ని తెచ్చింది ఉదయ్‌కి.

అరింటికి అలసటగా ఇల్లు చేరాడు ఉదయ్. ఆదుర్దాగా ఎదురుచూస్తున్న భార్యకేసి చూసి "ఏమిటోయ్!" అన్నాడు.

ఆమె ఏమిజవాబివ్వక బయట చూస్తూనే వుంది.

"ఏమిటలా చూస్తున్నావు" అన్నాడు విసుగ్గా. అతనికి చాల అలసటగా వుంది. భార్య తనను పట్టించుకోక పోవడము అతనికి కోపాన్ని తెచ్చి పెట్టింది. ప్రొద్దున్న తండ్రితో జరిగిన ఘర్షణతో ఈ రోజు మరీ చిరాగ్గ వున్నాడు.

"బాబు కాన్వెంట్ నుండి ఇంకా రాలేదు అదే చూస్తున్నాను" అంది. "రాక ఎక్కడికి పోతాడు, ఏదైనా ఫంక్షన్ వుందేమో! కాస్త ఫాన్ ఆన్‌చేసి కాఫీ పట్రా" అన్నాడు.

అయిష్టంగా అక్కడి నుండి కదిలింది ఆమె.

ఐదు నిమిషాల తర్వాత కాఫీతో వచ్చింది. కళ్ళపై చేతులుంచుకుని సోఫాలో జారి కూర్చున్నాడు ఉదయ్.

మామూలుగా అయితే చిరునవ్వుతో అతని కోటు అందుకుని కాఫీ అందిచ్చేది శ్యామల. ఈ రోజు కొడుకు రానందుకు భర్త వైపు కూడా చూడటము లేదు.



సినీతారలు
మీకు నచ్చే నలుగురి తారల
సెక్సీ ఫొటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి,నటుడి
ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ.
కావలసినవారు M.O. చేయండి.
వై. కె. మూర్తి.

గమనిక

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని—సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

సం.

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారాచికిత్సకలదు.

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గం. నుండి సాయంత్రం 6—30గం.వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్,
సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, గుడివాడ-521301. ఫోన్స్: 522 & 540.



276 F.122 TEL

పెంకుటిల్లు

ఆమె అడుగుల శబ్దానికి కళ్లపై చేయి తీసి కాఫీ అందుకుని సిప్ చేస్తున్నాడు. మళ్ళీ శ్యామల యధాస్థానంలో కెళ్ళి నించుంది.

కాఫీతాగి చేతివంక చూసుకుని "ఇంకా రాలేదా" అన్నాడు లేచి నించొని.

"నాకు భయంగా ఉందండి ఇంకారాలేదు. ఎపుడు ఇంత లేట్ కాలేదు ఏఫంక్షన్ వున్నట్టు నాకు చెప్పలేదు" అంది. దాదాపు ఏడుపు గొంతుకతో.

అతని అలసట ఒక్కసారిగా దిగిపో ంది. ఎదుర్గాగా బైటికెళ్లాడు రిక్షా కనబడింది. పరుగెత్తికెళ్ళాడు మోచేతులు, కాళ్ళకు చిన్న కట్లుతో, తలకో కట్టుతో రిక్షా నడుపు కొని వస్తున్నాడు సింహాచెలం.

అతణ్ణి చూస్తూనే రిక్షా ఆపాడు సింహాచెలం. కొడుకును చూస్తూనే ప్రాణం లేచొచ్చి నట్టయింది ఉదయ్‌కు ఎత్తుకుని ముద్దు పెట్టుకుని అలాగే ఓ నిమిషము వుండిపోయాడు తర్వాత సింహాచెలం వైపు తిరిగాడు

అతనేమి మాటాడక ముందే సింహాచెలం అందున్నాడు. "బాబుగోరు మామూలుగానే నడుస్తున్నానండీ. సైకానికిరాయి సిళ తగిలిందండి ముందు కూసున్న సినబాబుగోరు ఎగిరి కిందపడా రండి జోరుగా బస్సొస్తోంది, నాను బయపడి రిక్షా మీంచి దూకి బాబుగార్ని తోసాను. బస్సు నాకు రాసుకొనెళ్ళింది ఇగో దెబ్బలు తగిలాయి అందుకే లేటయిపోనాది" అన్నాడు.

ఆ క్షణములో అతను రిక్షావాడిలాగ కన బళ్లేదు. సాక్షాత్తు భగవంతుడే అనిపించాడు ఉదయ్‌కు. జేబులో చేయిపెట్టి అందిన నోటును సింహాచెలం చేతిలో పెట్టి "డాక్టర్ దగ్గరకెళ్లి కట్టుకట్టించుకో" అన్నాడు.

"వద్దండి" అన్నాడు 'అంత పెద్ద మొత్తాన్ని చూసిన సింహాచెలం వెనక్కిజరిగి.

"చూడు సింహాచెలం నాబిడ్డను కాపాడావు నీ ప్రాణాలకు తెగించావు ఏదో అదృష్టము కొద్ది బస్సు రాచుకుని వెళ్లింది: అదే నీ పైనో వెళ్ళితే" — అన్నాడు కృతజ్ఞతతో ఉదయ్.

"నాదేముందండి బగవంతుడి దయ" అన్నాడు భక్తిగా ఆకాశము కేసి చూసి చేతులు జోడించి సింహాచెలం.

అతని నిజాయితీకి ముగ్ధుడయి అతడు డబ్బు తీసుకునేవరకు వదల్లేదు వుదయ్.

ధర్మపథం



వైకుంఠపాళి

బులుసు వేంకటరమణయ్య

ముక్కోటి ఏకాదశి - లేక వైకుంఠ ఏకాదశి అత్యంత పుణ్యప్రదమైన దినం. నాడు మృతులైనవారు తప్పక భగవత్సాయుజ్యాన్ని పొందుతారని ఆస్తికుల అభిభాషణ. నాడు వైకుంఠ నగరద్వారాలన్నీ తెరువబడుతాయనీ, అందరూ స్వేచ్ఛగా లోపలికిపోయి శ్రీమన్నారాయణుని దర్శించవచ్చుననీ అంటారు. నాటిరాత్రి భగవత్సంకీర్తనచేస్తూ జాగరం చేసే కోటిపుణ్యాల ఫలితం ఉంటుందట. భజనచేయడానికి శక్తిలేనివారు ఏదోవిధంగా రాత్రి పూర్తిగా నిద్ర మేలుకొని ఉంటారు. చీట్లాట మొదలైనవి ప్రారంభిస్తే నిద్ర రమ్మన్నారాదు అది దూరంగా పోతుంది. పందెం ఒడ్డి ఆడితే ఆట మరీ పసందుగా ఉంటుంది. కాని పవిత్రమైన ఆ దినం రాత్రి జాగరణకోసం - పుణ్యం సంపాదించడానికోసం చీట్లాడడం సమంజసమైన పద్ధతి కాదు. పరమపదసోపాన పటం పెట్టుకొని గవ్వలతోగాని, పాచికలతోగాని ఆడడం మేలైన పద్ధతి. అదే వైకుంఠపాళీ ఆట. ఆ ఆటను నాడు మాత్రమే ఆడడం పరిపాటి. అందులోని గడులలో కొన్నింట చిన్నపాములు, కొన్నింట పెద్ద పాములూ చిత్రించబడి ఉంటాయి. కొన్నింట చిన్న నిచ్చెనలు, కొన్నింట పెద్ద నిచ్చెనలు వుంటాయి ఒక మిక్కిలి పెద్ద పాము, అన్నింటికంటె పెద నిచ్చెన ఒకటి వుంటుంది. పాము నోట్లో పాచిక పడితే క్రిందికి తోక చివరకు దిగవలసిందే! నిచ్చెన మొదట పాచిక పడితే మీదికి ఎక్కవలసిందే!

ఈ విధంగా మీదికి ఎక్కుతూ, కిందికి దిగుతూ - చివరికి వీటి నన్నింటినీ తప్పించుకుని పైకి వెళ్లినా - అంటే వైకుంఠ నగర ద్వారాన్ని చేరుకున్నా, అనుమతి లేకుండా లోపల ప్రవేశించడానికి వీలులేదు. అక్కడ కొంతకాలం నిరీక్షించవలసి వుంటుంది.

దీనివల్ల మనం గ్రహించవలసిన ప్రధానాంశం ఒకటి ఉన్నది. జీవితంలో ఎన్నో మంచి పనులు చేసినా, చెడ్డపనులూ చేస్తూ వుంటాము సుఖాలతోపాటు కష్టాలూ అనుభవిస్తాము. ఒకప్పుడు మంచి స్థితికి వచ్చినా, మరొకప్పుడు కిందికి దిగిపోతాము. వాటినన్నిటినీ తట్టుకోవాలి. అన్నింటినీ సహించిన తర్వాతగాని మనకు కష్టసుఖాలను సమదృష్టితో చూచే పరిస్థితి ఏర్పడదు ఆ పరిస్థితికి వస్తేనేగాని తత్త్వం తెలియదు. అప్పుడుగాని, ముక్తికి అవకాశం వుండదు వైకుంఠానికి వెళ్లడమంటే ముక్తిని పొందడమనే అభిప్రాయం. దానికి జీవితంలో ఎన్నో శ్రమ దమాదులు పడాలి. కష్టసుఖాలు అనుభవించాలి పాపాలకు తగిన ఫలం, పుణ్యాలకు తగిన ప్రతిఫలం స్వీకరించి తీరాలి. వైకుంఠపాళి ఆటలోని అంతరార్థమిదే అని గ్రహించవలసి ఉంటుంది.

ఇంటికి వస్తూనే దాదాపు ఏడుపు మొహంతో దర్శన మిచ్చింది శ్యామల. అలాగే పార్వతమ్మ, విశ్వనాధరావు కూడ.

వుదయ్‌ను చూస్తూనే అందరూ పరుగెత్తుకు వచ్చారు. శ్యామల బాబును అందుకుని ముద్దు పెట్టుకుని ఐదునిమిషాల తర్వాత తేరుకుంది. ఆమె కళ్ళ నుండి జల, జల అశ్రు బిందువులు రాలిపడుతున్నాయి. ఆమెకేసే చూస్తున్న వుదయ్‌కు తండ్రితో ఉదయము జరిగిన ఘర్షణ గుర్తుకు వచ్చి తండ్రికేసి చూశాడు.

ఆయన మనవణ్ణి అందుకుని ముద్దు పెట్టుకుంటున్నాడు. పార్వతమ్మ అడిగింది "అసలేవయిందిరా ఉదయ్"

జరిగింది వివరంగా చెప్పాడు ఉదయ్. అందరూ నిర్ఘాంతపోయి విన్నారు.

పార్వతమ్మ "సింహాచెలం మనిషి కాదురా దేవుడు" అంది. అదే భావం అందరి కళ్లలో కనబడుతోంది.

అప్పుడు ఉదయ్ ఆలోచిస్తున్నది ఆ విషయము గురించి కాదు, తండ్రి గురించే. ఇప్పుడు తండ్రికి పెంకుటింటి పైగల మమతకు అర్థము తెలిసింది. అది మూర్ఖపు పట్టుదల అనుకున్నాడే కాని మాటలకందని భావము అని తెలిసింది.

గంట తర్వాత బయటకెళ్లి వచ్చాడు ఉదయ్. తల్లి, తండ్రి గదిలోకెళ్లి "నాన్నగారు" అన్నాడు.

మనవణ్ణి కూర్చోపెట్టుకుని చదివిస్తున్న రావుగారు, "ఏమిటి" అన్నారు తలెత్తి చూసి.

"టికెట్స్ రిజర్వ్ చేయించాను" అన్నాడు.

అది వింటూనే ఆయన మోహం ఆనందంతో కళ, కళ లాడింది. అది చూసిన ఉదయ్ మరేమి మాట్లాడక కొడుకుని తీస్కొని వచ్చేశాడు.

మరపటి రోజు ట్రయినెక్కిన తండ్రి వైపే చూస్తున్నాడు ఉదయ్. ఆయన చూపులు ఎక్కడో ఉన్నాయి ఇప్పుడు ఉదయ్ మొహంలో ఏ విచారము లేదు. తండ్రిని, అతని తృప్తిని చూస్తూ ఆనందముగా నిలబడిపోయేడు. ట్రెయిన్ బైల్దేరింది కాని అంతకన్న ముందే పెంకుటింటో ఆనందంగా తిరుగుతున్నారు మానసికంగా విశ్వనాధరావుగారు.